# కథావేదిక


**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

సూర్యోదయమవుతూండడంతో- అప్పటివరకూ ఆవరించుకునివున్న చీకట్లో కనిపించకుండావున్న పరిసరాలు లేత వెలుగులో- సరికొత్త అందాలని సంతరించుకుని కనిపిస్తున్నాయి.

మార్నింగ్ వాక్‌కి బయల్దేరిన నాగేంద్రప్రసాద్ మనసు హాయిగా, ప్రశాంతంగా వుంది. ఆయనకి మార్నింగ్ వాక్ అంటే చాలా ఇష్టం. నిద్రలో సేదతీరిన శరీరానికి... ఉదయం వేళ- చల్లని పిల్లగాలులు గిలిగింతలు కలిగిస్తున్న అనుభూతిని పొందుతాడాయన.

'అందమే ఆనందం' అంటూ ఓ సినీకవి- పాటలో చెప్పినట్టుగా- 'అందమే ఆనందం' అని కాకపోయినా అందం కూడా ఆనందాన్ని కలిగిస్తుందనేది మటుకు నిజం. ఏవేళలోనైనా ప్రకృతి అందంగానే వున్నా- ఉదయంవేళ మరింత అందంగా కనిపిస్తూంటుంది. ఆ అందాలని మనసారా ఆనందిస్తూ- 'రైల్వే'ట్రాక్‌వైపు వచ్చిన నాగేంద్రప్రసాద్ దృష్టి ఆ ట్రాక్ మధ్యలో నడుస్తున్న వ్యక్తిపై పడడంతోనే- ఆయన కనుబొమలు కొద్దిగా ముడుచుకున్నాయి.

**జ్యోతిర్మయి**



# ఒక దీపం వెలిగింది



## కోపం

''మీ ఆయనమీద కోపం వచ్చినప్పుడల్లా ఏం చేస్తావేమిటి? పుట్టింటికెళ్తావా?'' అడిగింది పక్కింటి సుమతి.

''కాదు షాపింగ్‌కు వెళ్తా!'' కసిగా చెప్పింది మీనాక్షి.

-మున్నవ లక్ష్మీకాంతమ్మ (విజయవాడ)

## సినిమా

''అదేంటి! హీరో ముహూర్తపు షాట్‌కంటే ముందే అలా పారిపోతున్నాడు. అతనితో గొడవ పడ్డారా?'' డైరెక్టర్‌ని ఆశ్చర్యంగా అడిగాడు సినీ నిర్మాత.

''అబ్బే... హీరోయిన్‌ని రెండు చేతులతో ఎత్తుకుని ఈ బీచ్‌లో పరుగెత్తుకు రావడాన్ని ముహూర్తం షాట్‌గా తీద్దామని చెప్పాను. అంతే! ఆ ఏనుగుపిల్ల లాంటి హీరోయిన్‌ని ఎత్తుకుని పరుగెత్తడం నావల్ల కాదంటూ పారిపోయాడు'' అసలు విషయం చెప్పాడు డైరెక్టర్.

## పూజలు

''మీ ఆవిడ ఏ పూజలు చేస్తుందో చెప్పరా! మా ఆవిడతో చెప్పి చేయిస్తాను'' అడిగాడు కొత్తగా పెళ్లయిన గోపి.

''నెల మొదటివారంలో పాదపూజ చేస్తుంది. నెలాఖరులో బడితెపూజ చేస్తుంది'' చెప్పాడు రాజా.

## టోపీ

''పండుగ రోజున మీ అల్లుడు మీ అమ్మాయినలా కొడుతుంటే అలా బొమ్మలా నిలబడి చూస్తారేంటండీ! వెళ్లి ఆపండి'' అంటూ అరిచాడు పక్కింటి సుబ్బారావు.

''మొన్న పండక్కి ఇలాగే గొడవ ఆపేందుకు వాళ్ల మధ్యకి వెళితే ఇద్దరూ కలిసి ఇరవైవేలకి టోపీ వేసారు'' తాపీగా అసలు విషయం చెప్పాడు వెంకటరత్నం.

- బొజ్జ ధనుంజయ్ (ఆరపేట)

కొద్దిసేపట్లో ఆ ట్రాక్‌పైకి ఎక్స్‌ప్రెస్ వచ్చేవేళది. పట్టాలపై వేగంగా పరిగెత్తే ట్రైన్‌ని చూడడం ఆయనకి చిన్నప్పటినుండీ చాలా ఇష్టం. అందుకే ఆ సమయానికటువచ్చేలా బయల్దేరతాడు. ఆ రైలు పట్టాల మధ్య నడుస్తున్న వ్యక్తి వాలకం చూడగానే ఆయనకేదో సందేహం మనసులో మెదిలి, తీక్షణంగా అటువైపే చూడసాగాడు. వెలుగు పూర్తిగా రావడంతో- ఆ వస్తున్న వ్యక్తి యువకుడనీ, అతను చాలా విరక్తిభావనతో వున్నాడనీ అనిపించడంతో.. వెంటనే అటువైపు కదిలాడాయన.

ఒక పది నిముషాల తరువాత- ఆ రైల్వేట్రాక్‌కి కొద్దిదూరంలోవున్న చిన్న బండపై ఇద్దరూ కూర్చున్నారు. ''ఇప్పుడు చెప్పు మిస్టర్..'' అనునయంగా ఆ యువకుని భుజాన్ని తడుతూ అన్నాడు నాగేంద్ర ప్రసాద్.

''చెప్పేందుకు ప్రత్యేక కథేమీ లేదుసార్. ఎందరో అభాగ్యులైన నిరుద్యోగుల్లో నేనొకడిని. తీర్చాల్సిన... ఊహూ.. తీర్చలేని కుటుంబ బాధ్యతలు నన్ను ఆత్మహత్యకి పురికొల్పాయంతే.


నాపై ఎన్నో ఆశలు పెట్టుకున్న నా తల్లితండ్రులకీ, ఇద్దరు చెల్లెళ్లకి, ఒక తమ్ముడికీ.. వాళ్ళ ఆశలు తీర్చలేని నా ముఖాన్ని చూపించలేక.. అలాంటి బ్రతుకుకన్నా చావడమే మేలని అనిపించడంతో ఇలా వచ్చాను. కానీ, మీవల్ల.. ఆ నిర్ణయాన్ని కూడా అమలు చేయలేకపోయిన దురదృష్టవంతుడని.'' గద్గద స్వరంతో అన్నాడతను.

''నాకన్నా వయసులో చాలా చిన్నవాడివని ఏకవచనంలోనే సంబోధిస్తున్నాను. నీ పేరేమిటో?'' అతని ముఖాన్ని మరికాస్త పరిశీలనగా చూస్తూ ప్రశ్నించాడు నాగేంద్రప్రసాద్.

''మోహన్..'' అని చెప్పాడతను.

''చూడు మోహన్! చావు నీ సమస్యలకు పరిష్కారం కాదు. విజయం సాధించడం కాదు ముఖ్యం.

జీవన పోరాటాన్ని మధ్యలో విరమించకపోవడమే ముఖ్యమైన విషయం. మనలోని సర్వశక్తులూ ఉపయోగిస్తూ- పోరాట సరళిని పరిస్థితులకనుగుణంగా మార్చుకుంటూ- ధర్మాన్ని బాసటగా చేసుకుని, ఆత్మవిశ్వాసాన్ని తోడుగా భావిస్తూ, పోరాడుతూనే వుండాలి. ఒకవిధంగా కాకపోయినా.. మరోవిధంగానైనా మనకి తప్పక విజయం లభిస్తుంది. అన్నింటిని మించిన ఆత్మతృప్తిని పొందగలుగుతావు.''




ప్రశాంత వదనంతో మృదువుగా అన్నాడు నాగేంద్ర ప్రసాద్.

''ఒడ్డున వున్న మీరు ఎన్నైనా చెప్పగలుగుతారు సార్. నేను నడి సముద్రంలో ఏ ఆధారమూ లేకుండా కొట్టుకుపోతున్నాను.

గజ ఈతగాడిని కాకపోవచ్చుగానీ- పి.జి. పూర్తిచేసిన ఈతగాడినేనండి. కానీ- ఈ మహాసముద్రంలోని సుడిగుండాలు, నా పి.జి. అనే నావని ముంచేసి, నాకు చేతనైనంత ఈతని కూడా చేయలేని నిస్సత్తువకి గురిచేసాయి. ఉద్యోగం రావడానికి అర్హతల్లోని ఒకటైన 'ఏజ్' బార్డర్ పోయి, నన్నెందుకూ పనికిరానివాడిలా మార్చేక... ఇంకా నేను బ్రతికి ఏం చేయను. ఏం చేసి, నావాళ్ళని బ్రతికించను?'' ఆక్రోశంగా అన్నాడు మోహన్.

''నీ బాధనీ, ఆవేశాన్నీ నేనర్థం చేసుకోగలను. సరే.. అన్ని విషయాలూ.. మా ఇంటికి వెళ్తూ మాట్లాడుకుందాం. నావెంటరా.'' అంటూ లేచి నిల్చున్నాడు నాగేంద్రప్రసాద్.

''ఊహూ.. మీరెళ్ళండి. నా చావేదో నన్ను చావనివ్వండి'' అక్కడి నుండి కదలకుండా అన్నాడు మోహన్.

''యూ షటప్ అండ్ గెటప్ మైడియర్ బాయ్! నువ్వెప్పుడైతే చావాలని నిర్ణయించుకుని ఆ ప్రయత్నం చేసావో.. అప్పుడే నీపైన నీకు అధికారం పోయింది. ఆ అధికారం, హక్కూ- నిన్ను రక్షించిన- రక్షించిన అనంటే మరీ పెద్ద గొప్పపదంలా అనిపిస్తే- పోనీ నిన్నా ప్రయత్నం నుంచి తప్పించిన నాకు సంక్రమించాయి.

సో.. ఇప్పటినుండీ నేను చెప్పినట్టు వినడమే నువ్వు చెయ్యాల్సిన పని. అయితే నీకు ముందే ఓ ప్రామిస్ చేస్తున్నాను. నీ మనసు చెప్పినట్టు నువ్వు నడుచుకున్న ఇన్నాళ్ళకన్నా- నేను చెప్పినట్టు వినడంవల్ల నీకు కలిగే ఆనందం, నిశ్చింత వగైరాలెక్కువగా అనిపిస్తేనే నాదగ్గరుండి, నేను చెప్పినట్టు చేయి. అలాకాక- ఇంకొన్నాళ్ళు పోయాక కూడా నీకు మళ్ళీ చావాలనే అనిపిస్తే నీ ఇష్టం. అప్పుడు నేను నిన్ను అడ్డుకోను. నీ ఇష్టానికే వదిలేస్తానని ప్రామిస్ చేస్తున్నాను. ఎందుకంటే- ఎవరికి వాళ్ళే బ్రతకాలని నిశ్చయించుకోవాలే తప్పించి, ఒకరి జీవితానికి మరొకరు ఎల్లకాలమూ రక్షణగా వుండలేరు కదా! సరే- ఇక నా వెంటపద!'' అన్నాడు నాగేంద్ర ప్రసాద్.

కొద్దిక్షణాలు నాగేంద్రప్రసాద్ కళ్ళలోకి చూసి, ఆయన కళ్ళలో కనిపిస్తున్న ఆత్మీయతా భావం కదిలించగా- ఆయన వెంట నడిచాడు మోహన్.

• • •

రెండు నెలలు గడిచాయి.

ఈ రెండు నెలల కాలం మోహన్‌లో చాలా మార్పుని తీసుకువచ్చింది.

నాగేంద్రప్రసాద్‌ని తనకోసం ఆ భగవంతుడు పంపించిన అదృష్టంలా భావిస్తున్నాడు మోహన్. ఆయన ద్వారా భగవంతుడు నాకు పునర్జన్మని ప్రసాదించాడని ఎన్నోసార్లు అనుకున్నాడు మోహన్.

మోహన్ మాత్రమే కాదు- మోహన్ ద్వారా అన్ని విషయాలూ తెలుసుకున్న మోహన్ కుటుంబ సభ్యులు కూడా ఆయనపట్ల ఎంతో కృతజ్ఞతాభావాన్ని ఫీలవుతున్నారు.

ఆరోజు మోహన్‌ని ఇంటికి తీసుకువెళ్ళిన నాగేంద్రప్రసాద్- మోహన్‌ని తన కుటుంబ సభ్యులకి పరిచయం చేసాడు. ఆయన భార్య శుభ కూడా ఆయనకి తగినట్టుగానే ఎంతో ఆదరంగా చూసింది మోహన్‌ని.

ఆయన పిల్లలు ముగ్గురు కూడా కొద్దిసేపట్లోనే మోహన్‌కి చేరికయ్యారు. వాళ్ళందరి మధ్య తన సమస్యల్ని మర్చిపోయినట్టుగా చాలా రిలీఫ్‌గా ఫీలయ్యాడు మోహన్.

ఆరోజంతా వాళ్ళతోనే వుండిపోయాడు మోహన్. బ్రేక్‌ఫాస్ట్ తరువాత కాసేపు కబుర్లు చెప్పుకుంటూ గడిపారు అందరూ కలిసి. ఆ మాటల్లో ఎందరెందరి జీవితాలనో ఉదహరిస్తూ, పి.జి. చేసిన నీకు ఎక్కువగా ఏం చెప్పనక్కర్లేదు. మధ్యతరగతిలోంచే కాక.. కూలి, నాలి చేసుకుంటూ బ్రతికే దిగువ తరగతివాళ్ళల్లో కూడా ఎందరెందరో ఉన్నత స్థితికి రాగలగడం నువ్వు చదివే వుంటావు. వాళ్ళందరికీ గవర్నమెంట్ జాబ్ కాదుగదా.. అది రావడానికి తగిన కనీస విద్యార్హతలు కూడా లేనివాళ్ళెందరో.

ప్రభుత్వోద్యోగంలో సెక్యూరిటీ వుంటుంది. నిజమే కానీ- అది రానంత మాత్రాన జీవితమే లేదనుకుంటే ఎలా? ఇంకా మనదేశంలో ఇప్పుడిప్పుడే ఎక్కువవుతోంది కానీ- చాలా దేశాల్లో.. ప్రైవేట్ రంగాలే ఎక్కువని నీకూ తెలుసుకదా. అసలు లైఫ్‌లో ఛాలెంజ్ అనేది అలాంటి రంగాల్లోనే ఎక్కువగా వుంటుంది. అఫ్‌కోర్స్- సెక్యూరిటీ అంతకన్నా ముఖ్యమనుకో. అయితే- మన పరిస్థితులనిబట్టి మనం కొంత సెక్యూరిటీ ఏర్పర్చుకుంటూ, మరింత మరింతగా అభివృద్ధి చెందేలా చూసుకోవాలి'' అంటూ అలాంటి కబుర్లు ఎక్కువగా చెప్పాడు నాగేంద్రప్రసాద్.

''నువ్వు రెస్ట్ తీసుకో. నేను కాస్త పని చూసుకుని, లంచ్ టైమ్‌కల్లా వచ్చేస్తాను. బోర్‌గా అనిపిస్తే టి.వి చూడడంగానీ, ఆ ర్యాకులోవున్న బుక్స్ చదవడంగానీ చేయి. ఓకే.'' అని బయటికి వెళ్ళాడు నాగేంద్రప్రసాద్.

కాసేపు టి.వి. చూసి, బోర్‌గా అన్పించడంతో ఆఫ్‌చేసి, టీపాయ్ మీదున్న మ్యాగజైన్ తీసుకుని, తిరగేయసాగాడు మోహన్. వంటపని పూర్తిచేసిన శుభ అక్కడికి రావడంతో- గబుక్కున బుక్‌ని ప్రక్కన పెట్టేసి, లేచి నిల్చోబోయాడు మోహన్.

''ఆ.. ఆ.. కూర్చో. నువ్వు కూడా మా పిల్లల్లాంటివాడివే. సరేనా? ఇక నిస్సంకోచంగా అలా కూర్చో'' అంటూ శుభ ఆత్మీయంగా అనడంతో నెమ్మదిగా కూర్చున్నాడు మోహన్.

కాసేపు పిచ్చాపాటి కబుర్లతో కాలక్షేపం చేసిన శుభ- మెల్లమెల్లగా తమ కుటుంబం గురించి చెప్పుకురాసాగింది. ''ఒక దశాబ్దం క్రితం మేము కూడా మధ్యతరగతి వాళ్ళమే మోహన్. అంకుల్ అప్పుడు బ్యాంక్‌లో జాబ్ చేసేవారు. క్లర్క్ నుండి ఆఫీసర్‌గా ప్రమోట్ అయ్యారు. అందులోనే కంటిన్యూ అయితే- మేనేజర్‌గా కూడా అయ్యేవారేమో! కానీ.. మా ఇంటి ఎదురుగా వున్న ఒక బిల్డర్‌తో ఈయనకున్న పరిచయం అనుకోకుండా ఈయన్ని కూడా బిల్డర్‌ని చేసింది.


మీ అంకుల్‌లోవున్న పట్టుదల, ఉత్సాహం వగైరా చూసి, ఆయన.. ఈయన్నెంతగానో ఎంకరేజ్ చేసి, తన పార్ట్‌నర్‌గా చేసుకున్నారు.

ముందు వర్కింగ్ పార్ట్‌నర్‌గా వున్న మీ అంకుల్ రాన్రానూ- తన కృషికితోడు అదృష్టం కూడా జత కలవడంతో- అంతక్రితం కలిసున్న బిల్డర్ పెద్దాయన నవడంతో మానేసినా- తనే స్వంతంగా అన్ని వ్యవహారాలూ చూసుకోవడం ప్రారంభించారు. ధైర్యంగా ముందడుగువేసిన మీ అంకుల్ ఇక వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం కలగలేదు.

తను చేస్తున్న జాబ్‌కి రిజైనిచ్చేసారు. బంగారం లాంటి ఉద్యోగాన్ని ఇలా వదులుకోవడం ఏమిటి? అని ఆశ్చర్యపోయిన వారికి ఇందులో జాబ్ చేస్తూ, నెలకి పదివేలు మాత్రమే తీసుకోగలను కానీ- ఇది మానేసి, నా బిజినెస్ చూసుకుంటే- నేనే ఇందులో నెలకి లక్ష పైగా జమ చేయగలనన్న నమ్మకం నాకుంది. అన్న తన సమాధానం వారికి మరింత ఆశ్చర్యాన్ని కలిగించింది.

బంగారం లాంటి ఉద్యోగం మాటేమోకానీ- తను పట్టిందల్లా బంగారంలా అయింది. కారూ, మేడా ఇలాంటివి కుదుర్చుకోవడమేకాదు- ఎందరెందరో మేము కట్టించిన ఇళ్ళలో వున్నారు. వుండబోతున్నారు. అనే భావన కూడా ఎంతో ఆనందంగా వుంటుంది. అంతేకాదు.. ఎందరెందరికో ఎన్నోవిధాల ఉపాధి కల్పించిన ఆనందం కూడా చెప్పలేనంతగా వుంటుందాయనకి. ఇప్పుడాయన చేతిలో ఎన్నో బిజినెస్‌లు. ఓ ప్రైవేట్ బ్యాంక్‌లో డైరెక్టర్‌గానూ, రెండు ఇంటర్నెట్ సెంటర్స్‌కి యజమానిగానూ, ఇంకా ఇలా ఏవేవో బిజినెస్‌లు చూసుకుంటూంటారు.'' అని

## పైలట్ లేకుండా ఎగిరే విమానం!






ఇది ఆకాశంలో ఎగిరే గాలిపటం మాత్రం కాదండోయ్. ఇది హైగసస్ అనే విమానం మోడల్. పైలెట్ లేకుండా ఆటోమేటిగ్గా ఎగిరే విమానం రూపకల్పన ఇది. ఈ విమానం నిర్మాణంలో వుంది. దీని నిర్మాణం పనులు తొందరలోనే పూర్తి కాబోతున్నాయి. ఆకాశంలో ఎగిరే విమానాల్లోకెల్లా ఇదో అద్భుతమైన, అపూర్వమైన విమానం. ఇందులో ఎన్నో అత్యాధునిక టెక్నిక్‌లు చేర్చబడ్డాయి. దీనిని నార్త్‌రాప్ గ్రూమన్ కంపెనీ వారు తయారు చేస్తున్నారు. త్వరలోనే ఈ కంపెనీకి అంతర్జాతీయ ఖ్యాతి రాబోతోంది.

- ఎ.పండరీనాథ్


## పరిష్కారం

మాదక ద్రవ్యాలకు బానిసలయ్యే ప్రజలు నేరస్తులుగా మారడంతో ఇండోనేషియాలోని ఖైదీల సంఖ్య పెరిగింది. ఇలా మారినవాళ్ళు 10 లక్షల మంది ఉన్నారట. వీళ్ళందరినీ ఆక్యుపంక్చర్ ద్వారా శిక్షించడమే తగిన పరిష్కారం అనుకున్న ఆ దేశ పోలీసులు ఖైదీలను ఈ ఆక్యుపంక్చర్ ద్వారా శిక్షిస్తున్నారట. ఈ పద్ధతికి 12,000 డాలర్లు ఖర్చు అవుతున్నాయట. వాటే పిటీ!

- ప్రియ



## అమితాబ్ కోరిక



'లగాన్' ఆస్కార్ వరకూ వెళ్లి అవార్డు అందుకోలేక పోయింది. 'ఎలాగైనా వచ్చే సంవత్సరం నేనో సినిమా తీసి ఆస్కార్ అవార్డు గెల్చుకోవాలని ఆశప డుతున్నా'నంటూ ఈమధ్య అమితాబ్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. చూసారా! తారల ఆశలు. ఒక్కోళ్ళకి ఒకో ఆశ ఉండడం సహజమే. ఎవరి అంతస్తుకు తగ్గ కోరిక వాళ్ళకుంటుంది కదా!

## నిజానిజాలు

★ షారూఖ్‌కీ నాకూ గొడవలని రూమర్స్ ఎందుకు పుట్టిస్తున్నారో నాకే తెలియడంలేదు- ప్రీతీ జింతా

★ ఈమధ్య కాజోల్ డల్‌గా వుంటోంది- అజయ్ దేవ్‌గన్

★ బిపాషాబసుకి మరీ మందు పిచ్చట- గోవింద

★ సుభాష్‌ఘాయ్‌లాంటి వాడ్ని నేను తల్చుకుంటే నా రూట్‌లో పెట్టగల్ను- అమీషాపటేల్

-ప్రియ

చెప్తున్న ఆమెవైపు కళ్ళు విప్పార్చి చూస్తూ అలా విం టుండిపోయాడు మోహన్.

మధ్యాహ్నంవేళ.. ముందు చెప్పినట్టుగానే లంచ్ టైమ్‌కి వచ్చిన నాగేంద్రప్రసాద్, మోహన్‌తో కలసి భోజనంచేసి పడక్కుర్చీలో వాలి, అలానే నిద్రపో యాడు కాసేపు. నిద్రలేచిన తరువాత- ఓ గంట సేపు ఫోన్‌లో ఎవరెవరితోనో మాట్లాడి, మళ్ళీ రిఫ్రెష్ అయి బయటికి వెళ్తు మోహన్‌తో, ''ఇంకాస్సేపు ఇక్కడే వుందామా, లేక ఇప్పుడే బయల్దేరదామా?'' అని ప్రశ్నించాడు నాగేంద్రప్రసాద్.

''మీ ఇష్టం'' అన్న మోహన్‌తో, ''అయితే పద!'' అంటూ తనవెంట మోహన్‌ని కూడా తీసుకువె ళ్ళాడు.

కారులో తనప్రక్కనే కూర్చోబెట్టుకున్న మోహన్‌తో, ''చూడు మోహన్, భగవంతుడు మనకి ప్రసాదిం చిన ఈ జీవితాన్ని.. మనం జీవించడానికేగాక- ఎందరికో ఆనందాన్ని కలిగించడానికి వినియోగించి నప్పుడే మన జీవితాలకి సార్థకత'' అని నమ్మేవాణ్ణి నేను. అందువల్లనే కాబోలు- కడుపులో చల్ల కదల కుండా హాయిగా, చక్కని సెక్యూరిటీవున్న జాబ్ చేసుకుంటున్నా కూడా.. నాలో ఏదో తపన నన్ను అహర్నిశలూ.. ఆశయ సాధనకోసం పురికొల్పుతూం డేది.

ఆకస్మికంగా.. అప్పట్లో. మా ఎదురింటాయన రూపంలో- నాకొకదారి దొరికింది. ఆ దారి నుండి మరెన్నో దారులు ఏర్పర్చుకుంటూ.. ఆ దారుల్లో ఎందరో పయనించేలా చేయగలిగాను, చేస్తు న్నాను, చేస్తాను కూడా.

నువ్వు సూసైడ్ చేసుకునేందుకు నిన్ను ఉసిగొలి పిన పరిస్థితుల గురించి ఆలోచిస్తే- అందుకు బాధగా వున్నా.. నీకు ఈరోజు ప్రాణదానం చేయగ లిగిన ఆనందం నాకు చెప్పలేనంతగా వుంది. ఆవి ధంగా నువ్వు నాకు నా మరో బిడ్డగా అనిపిస్తున్నావు.

ఈక్షణం నుండీ నువ్వు నాకు పార్టనర్‌వి. నా బిజినె స్‌ల్లో మాత్రమేకాక నా ఆశయాలకి కూడా పార్టనర్‌గా అవగలిగితే- నేను మరింత ఆనందిస్తాను. ఒక 'దీపం' వెలిగితే- ఆ దీపం తాలుకు వెలుగు మాత్రమే వుంటుంది. అలాకాక- ఆ దీపంవల్ల మరి కొన్ని దీఫాలు వెలి గితే- ఆ దీపాల వల్ల.. మరిన్ని మరిన్ని మరిన్ని దీపాలు కూడా వెలి గితే- ఆ దీపాల వెలుగులో ఈ ప్రపంచం ఎంత తేజోభరితంగా వుం టుందో వూహించు. ముందు నీ కుటుంబ బాధ్యతని నేను తీసుకుంటాను. ఆ తరువాత- నువ్వు అలా అలా ఎందరెందరి కుటుంబాలకో ఆసరా ఇవ్వగలి గితే నీ జీవితం అర్ధవంతమవుతుంది. నీ ద్వారా అలా చేయించినందుకు నా ఆనందమూ రెట్టింపవు తుంది'' అనంటున్న నాగేంద్రప్రసాద్‌వైపు చూస్తూ, మనసులోనే చేతులు జోడించుకున్నాడు మోహన్.

అలా గడిచిన ఆరోజు తాలూకు సన్నివేశాలు... ఈ రెండు నెలల్లో ప్రతిరోజూ గుర్తు చేసుకుంటూనే వున్నాడు మోహన్.

నాగేంద్రప్రసాద్ నెలకొల్పిన యోగాసెంటర్‌లో ప్రతిరోజూ ఓ గంటసేపు యోగా చేసే మోహన్‌కి ధ్యానంలో కూర్చున్న వెంటనే ముందు ఈ సన్నివే శాలే మెదులుతూంటాయి. తనకి పునర్జన్మ ప్రసాదిం చిన నాగేంద్రప్రసాద్‌కి భక్తిగా నమస్కరించుకుం టాడు మోహన్.

నాగేంద్రప్రసాద్ సూచనల ప్రకారం ఈ రెండు నెలల నుండీ నడుచుకుంటున్న మోహన్ ప్రతిరోజు లానే ఆరోజు కూడా యోగా సెంటర్ నుండి.. నాగేం ద్రప్రసాద్ ఇంటికి చేరుకున్నాడు.

మోహన్ వెళ్ళేప్పటికి ఎప్పటిలానే.. ఆవేళలో కూడా లాన్‌లో వేసిన ఛెయిర్‌లో కూర్చుని ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతున్నాడు నాగేంద్రప్రసాద్.

మోహన్ వెళ్ళి, ఆయన ఎదురుగా వున్న మరో చెయిర్‌లో కూర్చున్నాడు. ఫోన్‌లో మాట్లాడడం పూర్తిచేసిన నాగేంద్రప్రసాద్ మోహన్‌తో కబుర్లు ప్రారంభించాడు. కబుర్ల మధ్యలో హఠాత్తుగా గుర్తు వచ్చినట్టుగా ''అన్నట్టు మోహన్! మనం పరిచ యమై రెండు నెలలయింది కదా! ఆరోజు నేను నీకు చేసిన ప్రామిస్ గుర్తుంది కదా! ఇప్పుడు చెప్తు న్నాను. యూ ఆర్ ఫ్రీ బర్డ్. నేను నీకు చెప్పిన 'కొన్నాళ్ళు' అనే గడువు పూర్తయిందనే అనుకుం టున్నాను. చావు గురించి ఇప్పుడు ఏమనిపి స్తోంది?'' చిరునవ్వుతో మోహన్‌ని ప్రశ్నించాడు నాగేంద్రప్రసాద్.

తన మనసుని గ్రహించినా తన మాటల్లోనే చెప్పిం చాలనే ఉద్దేశ్యంతో.. తననలా ప్రశ్నించారని ఊహిం చగలిగిన మోహన్- తను కూడా నవ్వుతూ, తనంత తానుగా రావడమే తప్పించి, నాకై నేనుమటుకు ఈ జన్మలోనే కాక- బహుశా మరే జన్మలో కూడా చావు గురించి ప్రయత్నం కాదుకదా.. ఆలోచన కూడా చేయనేమో!

మీరు వెలిగించిన ఈ దీపంలో వెలుగున్నంతవ రకూ- చుట్టూరా వున్న చీకట్లని పారద్రోలుతూ వెలు గుతూనే వుంటుంది. మరెన్నెన్నో దీపాలని వెలిగి స్తుంది'' అంటూ మనస్ఫూర్తిగా చెప్పాడు.

''దటీజ్ ద స్పిరిట్ మై బాయ్!'' అంటూ మోహన్ భుజాన్ని అభినందిస్తున్నట్టుగా తడుతూ అన్నాడు నాగేంద్రప్రసాద్.

★

